# సర్వోన్నత న్యాయస్థాన నివేదికలు

## రాజ్ కుమార్ బింద్లిష్

## వర్సెస్

## హర్యానా రాష్ట్రం మరియు ఇతరులు

## ఫిబ్రవరి 29, 1996

## [కె.రామస్వామి, ఎస్.సాఘీర్ అహ్మద్ మరియు జి.బి.పట్టనాయక్, న్యాయమూర్తులు]

**భారత రాజ్యాంగం, 1950 : ఆర్టికల్ 233.**

అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిల నియామక విధానం-హర్యానా హయ్యర్ జ్యుడీషియల్ సర్వీస్ - అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జిలుగా బార్ సభ్యుల ఎంపిక-సిట్టింగ్ న్యాయమూర్తులుగా ఉన్న వారిలో ఒకరి అల్లుడి ఎంపిక-ఎంపికలో పాల్గొనని న్యాయమూర్తి-నియామకమును సవాలు చేస్తూ రిట్ వేయబడినది. నిర్ధిష్టమైన ఎంపిక విధానాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఎంపిక నియామకం సందేహాస్పదముగా ఉన్నది కావున నిష్ఫలమైనది - నియామకం జరిగి చాలా కాలం గడిచిపోయింది కాబట్టి, అప్పటికే సరియైన విధానంలో జరగని నియామకము అశాంతికి కారణమైనది – ఇది తప్ప, ఎంపికలో ప్రత్యక్షంగా చట్టవిరుద్ధమైనది ఏదీ కనిపించలేదు - నియామకమును సవాలు చేస్తూ వేయబడిన రిట్ కొట్టివేయబడినది.

సక్రమమైన నడవడికకు సంబంధించి కఠినమైన ప్రమాణాలను న్యాయమూర్తి పాటించవలసిన ఆవశ్యకత నొక్కి చెప్పబడమైనది.

సి. రవిచంద్రన్ అయ్యర్ వర్సెస్ జస్టిస్ ఎ.ఎం. భట్టాచార్జీ & ఇతరులు(1995) 5 సెక్షన్ 457' సూచించబడినది .

సివిల్ ఒరిజినల్ జూరిస్డిక్షన్ : రిట్ పిటిషన్ ( సి ) నం. 68/1990.

( భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 32 ప్రకారం )

రవీంద్ర బాణా, పిటిషనర్ల తరపున.

ఐ. ఎస్. గోయల్ మరియు శ్రీమతి ఇందు మల్హోత్రా, రాష్ట్రం తరపున.

మహాబీర్ సింగ్, సునిల్ గుప్తా మరియు పి.ఎన్ పూరీ, ప్రతివాదులు 2 & 5 ల తరపున.

క్రింది కోర్టు ఉత్తర్వు జారీ చేయబడినది.

ఇరుపక్షాల వాదనలు వినిపించారు.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ఈ రిట్ పిటిషన్ హర్యానా హయ్యర్ జ్యుడీషియల్ సర్వీస్ కింద అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జీలుగా బార్ యొక్క ముగ్గురు డైరెక్ట్ రిక్రూట్ సభ్యుల ఎంపికకు సంబంధించినది. హై కోర్ట్ సిట్టింగ్ యొక్క పూర్తి కోర్టు సెలక్షన్ కమిటీగా ఉండి, మోహిందర్ సింగ్ సుల్లార్, ఎస్. కె.సర్దానా మరియు నవాబ్ సింగ్ లను ఎంపిక చేశారు. పంజాబ్ మరియు హరియానా హైకోర్ట్ చేసిన సిఫారసు మేరకు వారిని హర్యానా గవర్నర్ అదనపు జిల్లా మరియు సెషన్ న్యాయ మూర్తులుగా నియమించారు. ఏప్రిల్ 20, 1989 మరియు ఏప్రిల్ 21, 1989 మధ్య ఇంటర్వ్యూకు హాజరైన 65 మంది అభ్యర్ధులలో పై ముగ్గురు అభ్యర్ధులను హైకోర్ట్ ఎంపిక చేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 233 ప్రకారం మొత్తం హైకోర్ట్ ఒక సెలెక్షన్ కమిటీగా కూర్చుని, అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జీలుగా నియమించడానికి అభ్యర్థులను ఇంటర్వ్యూ చేసి, ముగ్గురు అభ్యర్ధులను సిఫార్సు చేసినట్లు మాకు సమాచారం

అందింది మరియు అందులో ఏమి వివాదం లేదు. సిట్టింగ్ జడ్జ్ లలో ఒకరి అల్లుడు ఎంపిక అయ్యారు. గౌరవ న్యాయమూర్తి గారు ఎంపిక ప్రక్రియ లో పాల్గొన లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 233 ప్రకారం, అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జ్ నియమకాన్ని ఆ రాష్ట్రానికి సంబంధించి, అధికార పరిధిని ఉపయోగించే హైకోర్ట్ తో సంప్రదించి రాష్ట్ర గవర్నర్ చేస్తారు. అందువల్ల, అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తులుగా నియామకం కోసం న్యాయవాదుల సభ్యులను ఎన్నుకోవడంలో సంబంధిత ఉన్నత న్యాయస్థానం యొక్క అధికార పరిధిని మరియు అధికారాన్ని వినియోగించు కోవడం అన్ని రాష్ట్రాల్లోను పాటించే స్థిరమైన పద్దతి. తదనుగుణంగా గవర్నరుకు సిఫార్సులు చేయబడతాయి, వారు తగిన సమ్మతిపై వారిని నియమిస్తారు.

పిటిషనర్ తరపు న్యాయవాది వాదించినది ఏమనగా సి. రవిచంద్రన్ ఐయర్ వర్సెస్ జస్టిస్ ఎ. ఎం. భట్టాచార్జీ & ఇతరులు ( 1995) 5 ఎస్సిసి 457, 21 నుండి 23 వరకు ఉన్న పేరాలలో ఈ కోర్ట్ చే విధించబడిన చట్టమును దృష్టిలో ఉంచుకుని, ఒక హైకోర్ట్ న్యాయమూర్తి నైతికమైన మరియు కఠినమైన ప్రమాణాలను పాటించడం ఇప్పుడు స్థిరమైన చట్టముగా పేర్కొనబడినది. మేము దీనిని ఆమోదిస్తున్నాము మరియు దీనిని పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత లేదని భావిస్తున్నాము. ఉన్నత న్యాయస్థాన సేవల కోసం ఎంపిక అవ్వాలని కోరుకునే అభ్యర్థులు సాధారణంగా సేవా అభ్యర్థుల నుండి ఫీడర్ సోర్స్ గా ఉండి, ఆ సర్వీస్ నుండి హైకోర్ట్ న్యాయమూర్తులుగా నియమించబడతారు. పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి అనుకూలమైన విధానాన్ని హైకోర్ట్ అనుసరించాలి. అభ్యర్థులను ఎంపిక చేయడంలో హైకోర్ట్ ఏ నియమావళిని పాటించలేదని పిటిషనర్ వాదించారు. అందువల్ల అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తులుగా నియామకం కోసం బార్ లోని సభ్యులను ఎంపిక చేయడంలో పై విషయాన్ని సాధించడానికి అనుకూలమైన విధానాన్ని అనుసరించడం

అవసరం. హైకోర్ట్ రిజిస్ట్రార్ దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్ లో 18 మంది న్యాయవాదుల ఫిర్యాదును హైకోర్ట్ రిజిస్ట్రార్ స్వీకరించిన తరువాత అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఖచ్చితమైన విధానాన్ని అనుసరించే వాంఛనీయతను పరిశీలించడానికి సబ్-కమిటీ ని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. దానికి అనుగుణంగా మిగిలిన అన్ని హైకోర్ట్ లకు తాము అనుసరించిన మరియు అనుసరిస్తున్న విధానాన్ని తెలుసుకోవలసిందిగా అభ్యర్ధన చేయబడింది. సమాచారాన్ని భద్రపరచిన తరువాత సబ్ కమిటీ ప్రశ్నకు వెళ్ళి, దాని తరపున అనుసరించాల్సిన విధానాన్ని సిఫారసు చేసింది. న్యాయస్థానం మొత్తం దాని సిఫార్సును పరిగణనలోనికి తీసుకుంది. మరియు భవిష్యత్తులో అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తులుగా బార్ సభ్యుల నియామకంలో సబ్ కమిటీ సూచించిన విధానాన్ని అనుసరించాలని నిర్ణయించింది. ఆ ప్రాతిపదికన ప్రశ్నార్థకంగా ఉన్న ఎంపిక నిష్ఫలమైనది. హై కోర్ట్ అవలంబించిన పై విధానాన్ని దృష్టిలో ఉంచుకుని, బార్ లోని సభ్యులను ఎంపిక చేయడంలో మరియు అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జీలుగా ఆర్టికల్ 233 ప్రకారం నియమకానికి సిఫారసు చేయడంలో భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బంది ఉండదని మేము భావించడం లేదు. ఎంపిక జరిగింది మరియు ప్రతివాదులు 1989 లోనే నియమితులయ్యారు మరియు అప్పటి నుండి పదవిలో కొనసాగుతున్నారు అన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకుని, ఇప్పటికే చేసిన వారి ఎంపికను అస్థిరపరచడం సరైన కేసు కాదని మేము భావిస్తున్నాము. పైన పేర్కొన్న ముగ్గురు ప్రతివాదుల ఎంపిక మరియు సిఫార్సులలో మరియు వారిని అదనపు జిల్లా మరియు సెషన్స్ న్యాయ మూర్తులుగా నియమించడంలో గవర్నర్ ఆమోదం పొందడంలో మాకు స్పష్టమైన చట్ట విరుద్ధత కనిపించలేదు.

తదనుగుణంగా, రిట్ పిటిషన్ కొట్టివేయబడినది.

పిటిషన్
కొట్టివేయబడింది.